


## రుయాకు మురికి జబ్బు

"వార్త"చిత్రం



రాయలసీమలోనే తలమానికంగా ఉన్న తిరుపతి రుయా ఆస్పత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు పలు రకాల వైద్యంకోసం వస్తుంటారు. ఇక్కడకు వైద్యంకోసం వస్తే పొంగిపొర్లుతున్న డ్రైనేజీతో రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది. రూయా ఆస్పత్రి ప్రధాన భవనం(మెయిన్‌బిల్డింగ్)ఎదురుగా డ్రైనేజీ నీరు ప్రవహిస్తూ కంపు కొడుతోంది. దీన్ని బాగుచేయాల్సిన ఆస్పత్రి వర్గాలు చూసీచూడనట్లు ఉంటున్నాయి. రోగాలు నయం కోసం వచ్చే రోగులు రోగాలు అంటుకునేలా మారాయి. బాగు చేయాలని కోరుతున్నారు.

ఫోటో: కె.భాస్కర్, స్టాఫ్ ఫోటోగ్రాఫర్-తిరుపతి

## స్పందన అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తిరుపతి కలెక్టరేట్, జూన్ 19, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్ధవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డి.కె బాలాజీతో కలిసి జిల్లా కలెక్టర్ స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు ఇంచార్జి డిఆర్ఓ కోదండ రామిరెడ్డి, ఎస్‌డిసిలు భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్‌లైన్ నమోదుతో రసీదులు అందించారు. రెవెన్యూ శాఖకు 76, ఎంపిడిఓ 3, పోలీస్ శాఖ 11, గురుకుల పాఠశాల 9 , రవాణా శాఖ 1, అటవీ శాఖ 1, సబ్ రిజి స్ట్రార్ కార్యాలయం 1, పంచాయితీ రాజ్ శాఖ 3, పిడిఐసిడిఎస్ 1, సర్వ శిక్ష అభియాన్ 2, పిడి హౌసింగ్ 3, పిడి డ్వామా 2, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 2, జిల్లా పంచాయితీ కార్యాలయం 2, పిడిడిఆర్‌డిఎ 1, మున్సిపల్ కమిషనర్ 1 వినతులు రావడం జరిగిందని, అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

## భక్తులకు మరింతగా వసతి సదుపాయం!

- -రూ.2.35కోట్లతో హెచ్‌విసి ప్రాంతంలో 18 బ్లాకులతో 144 గదులు
- -రూ.3.55కోట్లతో తిరుమలలో పోలీసుక్వార్టర్స్ అభివృద్ధి
- -రూ.5కోట్లతో వేదవర్సిటీలో స్టాఫ్‌క్వార్టర్స్
- -రూ.111.75కోట్లతో స్విమ్స్‌లో అభివృద్ధి
- -రూ.2కోట్లతో నగరి బుగ్గలో కల్యాణమండపం



తిరుమల, జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:

దేశవిదేశాల నుంచి కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తులకు మరింతమందికి వసతి సదుపాయం కల్పనకు టిటిడి ధర్మకర్తలమండలి ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తిరుమలలోని హెచ్‌విసి ప్రాంతంలో 2.35కోట్ల రూపాయలతో 18 బ్లాకులతో 144 గదులు అభివృద్ధి పనులు చేపట్టేందుకు పాలకమండలి ఆమోదించింది. ఇంకా తిరుమలలోనే పోలీసుక్వార్టర్స్ ఆధునీకరణకు 3.55కోట్ల రూపాయలతో అభివృద్ధికి పరిపాలనపరంగా అనుమతించారు. 3.10కోట్ల రూపాయలతో తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛతిరుమలలో భాగంగా స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తకుండీల ఏర్పాటుకు అనుమతించారు. సోమవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశం అనంతరం తీసుకున్న కీలక నిర్ణయాలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి , టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, మూరంశెట్టి రాములు, మారుతీప్రసాద్, మధుసూదన్‌యాదవ్, పార్థసారధి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీలతో కలసి మీడియాప్రతినిధులకు వివరాలు వెల్లడించారు. 2019వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్ నిధులతో పురాతన ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల నిర్మాణం, ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు ఛైర్మన్ చెప్పారు. స్విమ్స్ ఆస్పత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి మరింత మెరుగైన వైద్యసేవలందించేందుకు 97కోట్ల రూపాయలతో కార్డియో న్యూరో బ్లాక్, 7కోట్ల రూపాయలతో సెంట్రలైజ్డ్ వంటశాల, 7.75కోట్లతో సెంట్రలైజ్డ్ గోడౌన్ నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు. అలాగే 6.65కోట్లరూపాయలతో తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి పుష్కరిణికి ఇత్తడి గ్రిల్స్ అమర్చడానికి టెండర్లు ఆమోదం. 5.61కోట్ల రూపాయల అంచనాతో తిరుపతి రామానుజసర్కిల్‌నుండి రేణిగుంట వరకు బిటిరోడ్డు నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు. 9.50కోట్లతో టిటిడి పరిపాలన భవనంలోని సెంట్రలైజ్డ్ రికార్డుస్టోర్ నిర్మాణానికి పరిపాలన అనుమతిచ్చారు. రాష్ట్రంలో నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలా ఆలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో 5వేలు రూపాయలు జమచేయాలని ప్రస్తుత పాలకమండలి నిర్ణయించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.






## మధ్యవర్తిత్వానికి వెళ్ళిన వ్యక్తిని చంపిన భర్త

తొట్టంబేడు, జూన్ 19 ప్రభాతవార్త



మృతిచెందిన చింతయ్య

భార్యభర్తల మధ్య వివాదాలను ఆపడానికి వెళ్లిన వ్యక్తిని రోకలిబండతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని రౌతుసూరమాల గ్రామ పంచాయతీ శాస్త్రి గిరిజన కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న వెంకటమ్మ కుమారుడు చెంచయ్య, భార్య, పిల్లలతో కలసి నివాసం ఉంటున్నారు. ఆదివారం పనివెళ్లిన చెంచయ్య రాత్రి 11గంటలకు మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్యభర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో చెంచయ్య చిన్నారులను, భార్య వెంకటమ్మను కొడుతుండడంతో గమనించిన చెంచయ్య తల్లి రత్నమ్మ కేకలు వేయడంతో సమీపంలో ఉన్న బంధువు లక్ష్మయ్య కుమారుడు చింతయ్య(33) చెంచయ్య ఇంటికి వెళ్ళి సర్దిచెప్పే ప్రయత్నం చేయబోగా మద్యం మత్తులో ఉన్న చెంచయ్య చింతయ్యను వెనుకనుంచి రోకలి బండతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిఐ విక్రమ్, ఎస్ఐ రాఘవేంద్రలు అక్కడకి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. చెంచయ్య పరారీలో ఉన్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసునమోదుచేశారు.

## జగనన్న సురక్షపై ఇంటింటికి వెళ్ళి సర్వే : కలెక్టర్



చిత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త:

సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి జగనన్న సురక్ష పథకంపై సర్వే నిర్వహించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సగిలి షన్మోహన్ జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్‌లతో కలిసి జులై 1 నుండి ఆగస్టు 1 వరకు నిర్వహించే జగనన్న సురక్ష పథకంకు సంబంధించి ఈ నెల 24 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించడం, సచివాలయ పరిధిలో నిర్వహించే క్యాంపులపై ఆర్డీఓలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ సాధికారత అధికారి చిన్నారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, డిఎల్‌డిఓ రవికుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, ఎంపిడిఓలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర తరువాత చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరనున్న ఎస్‌సివి



శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఆయన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరటా నికి ముహూర్తం ఖరారు అయ్యింది. ఈ నేపథ్యంలో సోమవారం మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు, మరో మాజీ ఎంఎల్ఏ సత్రవాడ మునిరామయ్యలు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడుతో భేటి అయ్యారు. చర్చల అనంతరం ఈ వారం రోజులు బస్సుయాత్ర ఉంది కాబట్టి తరువాత మూహూర్తం ఖరారు చేసుకొని సమాచారం ఇవ్వాలని పార్టీ తీర్థ పుచ్చుకోవాలని చంద్రబాబు సూచించి నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి అధినేత నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు ఎస్‌సివి నాయుడు వచ్చే సుమూహూర్తం ఎప్పుడో తమ సహచరులతో చర్చించుకోనున్నారు.






## ప్రభుత్వ ఆస్తులపై ప్రకటనలు ఫ్లెక్సీలు నిషేదం: కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 19, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రభుత్వ ఆస్తుల నందుప్రకటన బోర్డులు, ఫ్లెక్సీలు, గోడ పత్రాలు నిషేధించడమైందని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రజా ఆస్తులు, వాహన, పాదచారుల రాకపోకలను తీవ్ర అంతరాయం కలిగించు విధంగా వాల్ పోస్టర్లును అతికించుట, అశ్లీల వాల్ పోస్టర్లను గోడలపై అతికించుట, ప్రకటన బోర్డులు రోడ్డుకు అడ్డంగాను, ఆర్చిలు నిర్మించుట, బ్యానర్లు రోడ్డుకు అడ్డంగా కట్టుట, విచ్చల విడిగా గోడలపై, దేవాలయాలపై, స్మశాన గోడలపై రోడ్లపై నున్న వృక్షములకు, పబ్లిక్ ఆస్తుల భవనాలకు, కాంపౌండు గోడలపై , సెంటర్ మీడియ, రోడ్డు కూడలి నందు కరెంటు స్తంభములపైన, ఇతరత్రా పబ్లిక్, ప్రైవేటు స్థలంలోను పై తెలిపిన చట్టంకు విరుద్ధంగా ప్రకటనలు చేయుట నిషేధించడమైందని కమిషనర్ హరిత తెలిపారు. ఏపి ఎంసి చట్టం 1955 ప్రజా ఆస్తుల పరిరక్షణ చట్టం 1984ల ప్రకారం ప్రజల ఆస్తులకు భంగం కలిగించుట పబ్లిక్ స్థలంలోని ప్రకటనలు చేయుట చట్టరిత్యా నేరమని, ఈ విషయమై ప్రకటన దారులకు తెలియజేస్తూ పై చట్టంకు విరుద్ధంగా ఏదైన ప్రకటనలు చేసినచో మొదట విడతగా నగర పాలక సంస్థ ఎలాంటి నోటీసుల ఇవ్వకుండానే సదరు ప్రకటనలు తొలగించబడునని రెండవ సారి ఈ విధంగా చేయు ప్రకటన దారులపై ప్రజా ఆస్తుల పరిరక్షణ చట్టం 1984 ప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా సదరు బ్యానర్లు, పోస్టర్లు, రాజకీయ ఏ ఇతర మత సంబంధిమైన పోస్టర్లు, ఫ్లెక్సీలు నగర పాలక సంస్థచే రాబట్టబడునని, గౌరవ కోర్టు నందు ప్రాసిక్యూషన్ చేయబడునని కమిషనర్ హరిత తెలిపారు.

## మురిపించిన నైరుతి



తిరుమల, జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:

నైరుతిరుతుపవనాలు తాకడంతో ఆదివారం రాత్రి నుంచి తిరుమల, తిరుపతిలో జోరు వానకురుస్తోంది. సోమవారం ఉదయం కూడా సుమారుగా రెండుగంటలు పాటు తిరుమలలో బలమైన వర్షం కురిసింది.




# చిత్తూర్తురు డివిజన్

## మరో 140 మసీదుల ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం



చిత్తూరు, జూన్ 19 (ప్రభాతవార్త): జిల్లాలో మరో 140 మసీదుల ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం చెల్లించాలని జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు రహ్మతుల్లా, ఉపాధ్యక్షులు గఫార్‌ఖాన్‌లు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులకు ప్రతిపాదనలు పంపారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో ఇప్పటికే 232 మసీదుల ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం చెల్లిస్తున్నారని, అర్హులైన మసీదుల ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం చెల్లించడం కోసం జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ జిల్లా వ్యాప్తంగా వున్న మసీదులను పరిశీలించి ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించడం జరిగిందని జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు రహ్మతుల్లా, ఉపాధ్యక్షులు గఫార్‌ఖాన్‌లు పేర్కొన్నారు.

## లెప్రసీ కేసుల గుర్తింపు కోసం జూన్ 26 నుండిసర్వే : కలెక్టర్

చిత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త: జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధులను గుర్తించి వారికి సరైన చికిత్స అందించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సగిలి షన్మోహన్ తన ఛాంబర్‌లో లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్ (ఎల్‌సిడిసి)-2023కి సంబంధించి బ్యానర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 26వ తేదీ నుండి జులై 16 వరకు ఎఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది, ఆశాలు, గ్రామ వాలంటీర్లతో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించి వారికి బహుళ ఔషధ చికిత్స అందించి తొలి దశలోనే వ్యాధిని కట్టడి




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రి అనే బ్యాక్టిరి యా వల్ల వస్తుందని, ఈ క్రిములు తుమ్ముడం, దగ్గడంతో గాలి ద్వారా వ్యాప్తి చెందుతుం దన్నారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, అరిచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం వంటి లక్షణాల ద్వారా కుష్టువ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ రెడ్డప్ప, డిపిఎంఓ డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగావకాశాల పెంపుకు స్టార్టప్ కంపెనీలు ప్రారంభం

- కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్



స్టార్టప్ కంపెనీలను ప్రారంభిస్తున్న దృశ్యం

కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త : విద్యార్థుల సృజనాత్మకతతో ఉపాధి అవకాశాల పెంపుకు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఐదు స్టార్టప్ కంపెనీలను ప్రారంభించినట్లు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. సోమవారం కెఇసిలో ఐదు అంకుర పరిశ్రమలను కెఇసి ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్, న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ సైంటిస్ట్ నవీన్ వశిష్ట, కర్నూలు కెవి సుబ్బారెడ్డి ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డా॥ జీలాని, ఎసినార్ టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ డా॥ మహ్మద్ దాదాలు ప్రారంభించారు. ఈ అంకుర సంస్థల ద్వారా తొలివిడత యాభై మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చీఫ్ కోఆర్డినేటర్ డా॥ కోదండరామయ్య తెలిపారు. ముఖ్యఅతిథి నవీన్ వశిష్ట మాట్లాడుతూ త్వరలో జరిగే జి20 సదస్సులో మల్టీ లాంగ్వేజ్ డిస్‌ప్లే డివైజ్‌కు ప్రతిపాదిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వంతో సమస్యల పరిష్కారం :ఎమ్మెల్యే

తవణంపల్లె, జూన్ 19 ప్రభాతవార్త: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రం తవణంపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని జోగివారిపల్లె, తవణంపల్లె, దుర్యోధన కాలనీ తదితర గ్రామాలలో ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమం లో తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, ఎంఈఓ శంకరయ్య, ఉపాధి ఏపీఓ లలిత, వెలుగు ఏపీఎం రవి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, పరమేశ్వ రరెడ్డి, పట్నం బాబురెడ్డి, ఎస్.మురుగేష్, విజయ్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాబు

## సెక్రటేరియట్ ఇంజనీర్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యశ్వంత్

పాలసముద్రం, జూన్ 19 ప్రభాతవార్త: అసోసియేషన్ ఆఫ్ సెక్రటరీయేట్ ఇంజనీర్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంగళరాజుకుప్పం గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ యశ్వంత్‌కుమార్ ఎన్నికయ్యారు. చిత్తూరులోని ఎపి రెవెన్యూ భవన్‌లో ఆదివారం అసోసియేషన్ ఆఫ్ సెక్రటరీయేట్ ఇంజనీర్స్ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు ఎపి జెఎసి అమరావతి పిఆర్ఇడి జిల్లా అధ్యక్షులు విపి మహేష్, జిల్లా విఆర్ఓల సంఘ అధ్యక్షులు బాలాజీల ఆధ్వర్యంలో జరిగాయి. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికైన యశ్వంత్‌కుమార్‌ను మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అభినందించారు.

## తహసిల్దారుగా హనుమంతునాయక్ బాధ్యతలు స్వీకరణ

యాదమరి, జూన్ 19 ప్రభాతవార్త: యాదమరి మండల తహసిల్దారుగా హనుమంతునాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసిల్దారు చిట్టిబాబు మొదట తవణంపల్లి మండలం ఆపై వి.కోట మండలానికి బదిలీ చేశారు. ఈ మేరకు తహసిల్దారు చిట్టిబాబు శనివారం డిప్యూటీ తహసిల్దారుకు బాధ్యతలు అప్పగించి రిలీవ్ అయ్యారు. సోమవారం తహసిల్దారుగా హనుమంతునాయక్ బాధ్యతలు స్వీకరించారు.

## ఎంఇఓ-2గా గిరిజ బాధ్యతలు స్వీకరణ

పాలసముద్రం, జూన్ 19 ప్రభాతవార్త: పాలసముద్రం మండల విద్యాశాఖ అధికారి-2గా గిరిజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఇఓగా బాధ్యతలు స్వీకరించిన గిరిజన మండల విద్యాశాఖ అధికారి-1 రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, సిఆర్‌సి సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఇఓ గిరిజ మాట్లాడుతూ గతంలో గుడిపాల మండలంలో హెడ్మాస్టర్‌గా విధులు నిర్వర్తించానని, మండల విద్యాశాఖ అధికారిగా నియమితులైన తనకు ఉపాధ్యాయులు సహకరిస్తే టెన్త్ క్లాస్‌లో ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.

## మామిడి రైతులను ఆదుకోండి

పెనుమూరు, జూన్ 19 ప్రభాతవార్త: మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని మండల రైతు నాయకులు పులికల్లు పూర్ణ చంద్రారెడ్డి ప్రభుత్వానికి వినతి చేశారు. సోమవారం ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత మే నెలలో మామిడి ఒక టన్ను ధర 19 వేల రూపాయలకు కలెక్టర్ నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే మామిడి ఫ్యాక్టరీల యాజమాన్యం సిండికేట్ ఏర్పడి ఒక టన్ను ధర 11 వేల రూపాయలకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే మామిడి టన్నుకు 20 వేల రూపాయలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. ఈ సమావేశంలో రైతు నాయకులు బుజ్జిరెడ్డి, హేమాద్రినాయుడు, మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లె మండల ఎంఈఓ-2 గా త్యాగరాజులురెడ్డి నియామకం

తవణంపల్లె, జూన్ 19 ప్రభాతవార్త: తవణంపల్లె మండల విద్యాశాఖాధికారి-2 గా త్యాగరాజులు రెడ్డిని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఎంఈఓ-2 పోస్టును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈమేరకు పెనుమూరు మండలం పూనేపల్లె ఉర్దూ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న త్యాగరాజులురెడ్డిని మండల విద్యాశాఖాధికారి-2 గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు మరో రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## రాహుల్ గాంధీ పేరిట కాణిపాకంలో పూజలు

కాణిపాకం, జూన్ 19 ప్రభాతవార్త: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పీసీసీ డెలిగేట్ మెంబర్ ఏజీ పరదేశి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన సుప్రభాత సేవలో పాల్గొని రాహుల్ పేరిట పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

## ద్రవిడ ఉద్యోగుల సమ్మె విరమణ.. నేటి నుంచి విధుల్లోకి



కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త : ద్రవిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు తమ సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నుంచి విధుల్లో చేరతామన్నారు. సోమవారం రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాల్‌రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు చైతన్యతో కలసి ఉద్యోగులు చర్చించారు. 11వ పిఆర్‌సి ప్రకారం వేతనాలు, 15నెలల అరియర్లు, 53రోజుల సమ్మె కాలపు వేతనాలు అందించడం వ ంటి హామీలను లిఖిత పూర్వకంగా ఉద్యోగులకు అందించారు. వీలైనంత త్వరగా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కాగా సోమవారం ఉద్యోగుల సమ్మెకు కేంద్ర మాజీ మంత్రి డా॥ చింతామోహన్ మద్దతు పలికారు.

## డా॥సురేష్‌బాబు సమక్షంలో వైకాపా నేత తెదేపాలో చేరిక



కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ ఎన్టీఆర్ కాలనీకి చెందిన వైకాపా యువనేత యారబ్ బాషా సోమవారం తెదేపా నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈసందర్భంగా యారబ్‌బాషా అతని అనుచరులను డా॥ సురేష్‌బాబు పార్టీ కండువాలు కప్పి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జాకీర్, నేతలు వెంకటరమణబాబు, రాజారాం, ఖాసిం, జాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికే గడపగడపకు : ఎమ్మెల్సీ



రామకుప్పం, జూన్ 19 ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కారానికే సిఎం జగనన్న ఆదేశాలతో గడపగడపకు కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సింగసముద్రం పంచాయతీ చింతమానత్తం, రెడ్డివారిపల్లి, బాబుకాలనీ, కుప్పిగానిపల్లి గ్రామాల్లో ఆయన గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగనన్నతోనే సాధ్యమన్నారు. పేదలకు వైకాపా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కలిగిన లబ్దిని వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కుప్పాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వి.కోట రెండో ఎంఇఓగా మురుగేష్

వి.కోట, జూన్ 19 ప్రభాతవార్త : వి.కోట మండల రెండో ఎంఇఓగా పత్రపల్లి జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం మురుగేష్‌ను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. వి.కోట మండలంకు చెందిన మురుగేష్ ఇక్కడే ప్రాథమిక విద్య అభ్యసించి హెచ్‌ఎం స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం రెండో ఎంఇఓగా నియమితులయ్యారు. నూతన రెండో ఎంఇఓను బాలుర హైస్కూల్ హెచ్‌ఎం కన్నన్, లియాఖత్, రాఘవ తదితరులు అభినందించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



వి.కోట, జూన్ 19 ప్రభాతవార్త : ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వి.కోటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి పంచారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ 2024లో కేంద్రంలో రాహుల్ గాంధీ చొరవతో కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్నారు. ఎఐసిసి సభ్యుడు ఇనాయతుల్లా ఖాన్, నేతలు భాస్కర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, నాగరాజు, వెంకటప్ప, రామకృష్ణ, శివన్న, గురివిరెడ్డి, వశీం, సుమిత్రమ్మ, రాజా, సద్దాంలు పాల్గొన్నారు.

## వి.కోట తహశీల్దార్‌గా చిట్టిబాబు బాధ్యతలు

వి.కోట, జూన్ 19 ప్రభాతవార్త : వి.కోట మండల తహశీల్దార్‌గా చిట్టిబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇదివరకు యాదమరి తహశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా నూతన తహశీల్దార్‌ను డిటి బాలాజీ, ఆర్ఐ మోహన్‌రెడ్డి, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## పెద్దపంజాణిలో టిటిడి కళ్యాణ మండపం నిర్మించాలి

- టిటిడి ఛైర్మన్‌కు వైకాపా నేతల వినతి

పెద్దపంజాణి, జూన్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెద్ద పంజాణిలో ప్రజల సౌకర్యార్థం టిటిడి కళ్యాణ మండపాన్ని నిర్మించాలని మండల అధికార పార్టీ నేతలు సోమవారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కోరారు. సోమవారం తిరుమలలో కలసి ఛైర్మన్‌కు వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మిస్తే పేదల వివాహాలకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై టిటిడి ఛైర్మన్ స్పందించి పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, జడ్పీటిసి సుష్మబాగారెడ్డి, వైస్ ఎంపిపి జిడి బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్

## నీ చదువు నా బాధ్యత.. ధైర్యంగా ఉండు తల్లి : ఆర్డిఓ

గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త : నీ చదువు నా బాధ్యత ధైర్యంగా ఉండు తల్లి. కష్టపడి చదివి పదిమందికి సేవ చేయాలని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అడపాల శాంతి అనే విద్యార్థిని ఆశీర్వదించారు. సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు మండలంలోని పురిటి పాలెం గ్రామానికి చెందిన అడపాల శాంతి (తండ్రి) అడపాల సుబ్రమణ్యం అనే విద్యార్థిని ఆర్డిఓ కిరణ్ కుమార్ పేద విద్యార్థినికి భరోసా కల్పించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలిసి నేను నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక ఇంటర్మీడియట్ చదువుకోవడానికి గురుకుల పాఠశాలలో అవకాశం కల్పించాలని ఆర్డీవో కిరణ్ కుమార్‌ని కోరగా ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత గురుకుల పాఠశాల అధికారులతో మాట్లాడి ఆ నిరుపేద విద్యార్థినికి కొండంత భరోసా కల్పించారు. నీ విద్యాభాసం పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యతలు స్వీకరించి చదువుకు అయ్యే ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఆ విద్యార్థినితో మాట్లాడుతూ బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. పేదరికం ప్రతిభకు అడ్డుకారాదని తలచి పేదరికంలో ఉండి ప్రతిభ కలిగిన ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అండగా నిలుస్తున్నారు. నిరుపేదలు తల్లిదండ్రులు లేని పిల్లల విద్యకు దూరం కాకుడదనే ఆశయంతో పేద విద్యార్థులకు అభాగ్యులకు అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తూ శభాష్ ఆర్డీవో కిరణ్ కుమార్ ప్రజల నోట అనిపించుకుంటున్నారు.



పేద విద్యార్థికి బరోసా కల్పిస్తున్న ఆర్డీవో కిరణ్ కుమార్

## పేదల పక్షపాతి సీఎం జగనన్న : ఎమ్మెల్యే



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ఓజిలి, జూన్ 19 ప్రభాతవార్త : జగనన్న నాలుగు ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ సంక్షేమ ఫలాలు లభించాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మండల ప్రజా పరిషత్ అధికారి రజనీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఓజిలి మండలంలోని మనవాలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, వేణురెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్ ముసులూరు వీరమ్మ, ముసునూరు కమలాకర్ కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు, ఎంపిడిఓ రజినీకాంత్, మొక్కపాటి ప్రసాద్ నాయుడు, పాదర్తి హరినాథ్‌రెడ్డి, నాయుడు పేట సిఐ వైవి సోమయ్య, ఓజిలి ఎస్ఐడి ఆదిలక్ష్మి, సురేష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా, ఎంపిడిఓ రజనీకాంత్, దేశి రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్, ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి, కుందాం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి, జరుగుమల్లి బాబిరెడ్డి, దామోదర్ రాజు, పిండుకూరు మధురెడ్డి, రాజారెడ్డి, మహేందర్ రెడ్డి, నాయుడు పేట మండల జెసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్, శంకు మహేంద్ర, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు : ఛైర్‌పర్సన్



నాయుడుపేట, జూన్ 19 ప్రభాతవార్త : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంటలో ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఏర్పాటు చేసిన రెండు తాగునీటి మోటార్లను మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే లోతువానిగుంటలో ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రెండు మోటార్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాలగంద సుమ, కాంట్రాక్టర్ చంద్రారెడ్డి, మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది ఉన్నారు.


## బస్సుయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

గూడూరు, జూన్ 19 ప్రభాతవార్త : భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. విజయవాడ మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ కార్యచరణ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం అందరం కష్టపడి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాలలో, నియోజకవర్గం కమిటీలు, మండల, పట్టణ కమిటీలు, అనుబంధ కమిటీలు, గ్రామ, వార్డు స్థాయి అనుబంధ కమిటీలతో సహ పూర్తి చేసిన 7నియోజకవర్గాలలో గూడూరు ఒకటని, తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలలో పూర్తి స్థాయిలో కమిటీలు వేసిన నియోజకవర్గం గూడూరు ఒక్కటేనని పాశం సునీల్ కుమార్ అభినందించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన భవిష్యత్తుకి గ్యారెంటీ చైతన్య రథ యాత్ర కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్‌తో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఆయన వెంట బొమ్మి సురేంద్ర, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు రథయాత్రలో పాల్గొన్నారు.

## నేదురుమల్లితో నాయకులు భేటి



వాకాడు, జూన్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నివాసంలో సోమవారం వాకాడు మండల వైకాపా నాయకులు భేటీ అయ్యారు. మండలంలోని స్థానిక సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చి తీసుకొచ్చారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రామ్ కుమార్ రెడ్డితో వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్ రెడ్డి చర్చించుకున్నారు. నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని సిఐ హరికృష్ణ, తహశీల్దార్ నరసింహారావు, ఎంపిడిఓ గోపినాథ్, ఎస్ఐ రఘునాథ్, వివిధ శాఖ అధికారులతో పాటు వాకాడు ఉప సర్పంచ్ పాపా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దువ్వూరు అజిత్ రెడ్డి, వాకాటి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపిపి మధుసూధన్ రెడ్డి, సిద్ధారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాపా రెడ్డి, శశిరెడ్డి, నాగూర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## పద్ధతి మార్చుకోకపోతే ఫలితం అనుభవిస్తారు : మాజీ ఎంపీ



సూళ్లూరుపేట, జూన్ 19 ప్రభాతవార్త : సూళ్లూరుపేట నియోజకవర్గంలో అధికార పార్టీ వారి అరాచక పాలన సాగుతోందని, పద్ధతి మార్చుకోకపోతే ఫలితం అనుభవించాల్సి వస్తుందని మాజీ ఎంపీ, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేష్ యాదవ్, అతని సోదరుడు సునీల్ యాదవ్‌లపై అధికార పార్టీకి చెందిన రౌడీలు అకారణంగా దాడి చేసి హత్యాయత్నం చేశారని, ఇది సమంజసం కాదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశాంతతకు మారుపేరైన సూళ్లూరుపేట నియోజకవర్గం రౌడీరాజ్యంగా మారిపోయిందన్నారు. రౌడీయిజాన్ని అరికట్టాల్సిన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో వెంకటేష్ యాదవ్‌పై దాడి జరిగినప్పుడు పెట్టిన కేసును సెక్షన్ మార్చి పోలీసులు నీరుగార్చారన్నారు. తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, ఈ సంఘటనకు సంబంధించి నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి ఎస్ఐ రవిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంట వెలుగులు నింపుతున్న సీఎం జగన్ : ఎమ్మెల్యే

నాయుడుపేట, జూన్ 19 ప్రభాతవార్త : పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తూ పేదల ఇంట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవయ్య పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు షేక్ రఫీ, జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, వైసీపీ నాయకులు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జునరెడ్డి, పేట చంద్రారెడ్డి, గందవల్లి సిద్ధయ్య, రత్నశ్రీ, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

సూళ్లూరుపేట, జూన్ 19 ప్రభాతవార్త : మన్నారుపోలూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలుకు సంబంధించిన ప్రోత్సాహక బహుమతులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రమించి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోగుల తిరుపాల్, తుపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ సేవలు అభినందనీయం

కోట, జూన్ 19 ప్రభాతవార్త : కోట మండల విద్యాశాఖ అధికారి ఎం.సునీల్ కుమార్ మండలంలో అందించిన సేవలు అభినందనీయమని కోట ఎంపిటిసి- 3 షేక్ షంషుద్దీన్ అన్నారు. సోమవారం ఎంఇఓ సునీల్‌కుమార్ ఇందుకూరు పేట ఎంఇఓగా బదిలీ అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షంషుద్దీన్ పాల్గొన్నారు. ఎంఇఓ సునీల్‌కుమార్ ఎంతో అంకితభావంతో, చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి పాఠశాలల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.

# తిరుపతి డివిజన్

## విఎస్ఎస్‌పురం రైతులకు ఇపాస్ బుక్‌లు మంజూరు చేయండి

**మంత్రి ఆర్.కె.రోజా ఆదేశాలు**



పుత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త : మండలంలోని తడుకు పంచాయతీ పరిధిలోని విద్యుత్ సదా శివ పురంలో రైతు లకు ఇపాస్ బుక్‌లు ఇవ్వాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా ఆదేశించినట్టు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ తెలిపారు. సోమవారం ఈ విషయమై ఆయన నేతృత్వంలో తహశీల్దారు పరమేశ్వరస్వామిని కలిశారు. గతంలో 2006లో విద్యుత్ సదాశివపురంలో 319 మంది రైతులకు వ్యవసాయ భూమి అప్పగింత పట్టాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు. అయితే ఇపాస్‌లు మాత్రం ఇవ్వలేదు. దీంతో 2014వ సంవత్సరం నుంచి బాధిత రైతులు ఇపాస్‌ల కోసం తహశీల్దారు ఆఫీసు చుట్టూ తిరిగి ప్రయోజనం లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు 108 మంది బాధిత రైతులకు ఇపాస్ బుక్‌లు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి రోజా హైకోర్టు ఉత్తర్వుల మేరకు వెంటనే బాధిత రైతులకు ఇపాస్ బుక్‌లు మంజూరు చేయాలని ఆదేశించారు. దీనిపై జయప్రకాష్ ఆధ్వర్యంలో విద్యుత్ సదాశివపురం పేదల సంక్షేమ ప్రతినిధులు కె.గంగాధరం, ఎం.దూర్వాసులు, బి.మస్తాన్, కె.గురుమూర్తి, టి.చెంగల్రాయలు, ఎస్.జయరామ్‌మండడి, డి.ధర్మయ్య, టి.సదాశివయ్యలు తహశీల్దారును కలవగా ఇపాస్ పుస్తకాలు వెంటనే మంజూరు చేస్తామని ఆయన రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారును శాలువాతో సత్కరించారు.

## ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ గోడపత్రికల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి,జూన్ 19 ప్రభాతవార్త:శ్రీకాళహస్తీశ్వరాలయంలో అనుబంధ ఆలయం అయిన ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల గోడపత్రికలను స్థానిక ఆచారం, సంప్రదాయం మేరకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పౌరోహితుల సారధ్యంలోపూజలు నిర్వహించారు.ఉత్సవాలు విజయ వంతం కావాలని మొక్కుకుంటూ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలను ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో నిర్వహించారు.ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి హాజరయ్యారు.ఏర్పాట్లను ఆలయ ఇఒ కె వి సాగర్‌బాబు పర్యవేక్షించారు. డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఏఇఓలు సతీష్‌మాలిక్,లోకేష్‌రెడ్డి,టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం,టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, పిఆర్ఓ వెంకటస్వామి, ప్రశాంత్, ధర్మకర్తల మండలి సభ్యులు జయశ్యాం, మున్నారాయల్, కొండూరు సునీత,పసల సుమతి, కొండూరు నరసింహులు, జూలుగంటి సుబ్బారావు, చింతామణి పాండు,ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు అర్ధగిరి, హేమంత్‌శర్మ, గోవింద్‌శర్మ, రాకేష్‌శర్మ,పట్టణానికి చెందిన వైకాపా మద్దతు దారులు భాస్కర్‌ముదిరాజ్, కొళ్ళూరు హరినాయుడు, పసల కృష్ణయ్య, కొట్టె సత్యం,వెంకటేష్, బాలిశెట్టి నరసింహులు, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డేవిడ్‌రీస్ ఆసుపత్రిలో కోలా జన్మదిన వేడుకలు



ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్)జూన్ 19 ప్రభాతవార్త : యువ బిజెపి నాయకుడు,మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కోలా ఆనంద్ జన్మదిన వేడుకలను అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా జరుపు కుంటున్నారు. ఈ నేపధ్యలో సోమవారం ఏర్పేడుమండల కేంద్రంలో డేవిడ్‌రీస్ లెప్రసి ఆసుపత్రిలో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజులుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో డేవిడ్‌రీస్ ఆసుపత్రిలో ఉన్న 50మందికి పలు రకాల పండ్లు,బ్రెడ్‌లను అందించారు.ఈ కార్యక్రమాల్ని నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,మండల అధ్యక్షుడు కొంగర మునస్వామి రెడ్డి, మండల ఇన్‌ఛార్జి కుప్ప ప్రసాద్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మెండుబాల గురవయ్య, మండల కార్యదర్శి గునకల వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు బలాజి, మణి, చెంచురెడ్డి, వినోద్, చెరకునూరు వెంకటేశ్వర్లు, ఉమాపతి, ధనశేఖర్, సుధాకర్,గోపి, రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శి ఆర్కాటు వంశీ తదితరులు ఎపాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో అన్నదానం జరిపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## శాలివాహనులకు సముచిత స్థానం కల్పించింది టిడిపినే!



తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 19 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 1983 నాటి నుండి నేటి వరకు బిసి కులస్తులమైన శాలివాహనులకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించి,సామాజిక వర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించింది ఒక్క టిడిపి మాత్రమేనని తిరుపతి పార్లమెంట్ బిసి శాలివాహన సాధికార సమితి అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్ హర్షం వ్యక్తంచేశారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగింది టిడిపి ప్రభుత్వ హయాంలోనే.అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా బిసిల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.మరీ విచిత్రంగా శాలివాహనులకు ఏదో గొప్పగా కేటాయింపులు చేశామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం తప్ప నిజంగా వారు చేసింది శూన్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది జనాభా కలిగిన శాలివాహనులు రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపికి వెన్నంటి ఉండి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో శాలివాహన కమిటీ సభ్యుడు పొన్నా రవికుమార్, ధనలక్ష్మిరాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 19 ప్రభాతవార్త: నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) జాతీయ,రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ఆవరణలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు గులాబీ పువ్వులు ఇచ్చి,కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎల్లార్తి చంద్రశేఖర్, మన్సూర్, కాశి, రామాంజి, ధనుంజయ, పవన్, మూర్తి, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం .. ఉచిత భోజన సదుపాయం

చంద్రగిరి, జూన్ 19 ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు పనపాకం పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లి ప్రాథమిక పాఠశాల, పనపాకం హైస్కూల్, రవణప్పగారి పల్లి ప్రాథమిక పాఠశాలలలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నేపధ్యంలో ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వైద్య శిబిరానికి హాజరయ్యే ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా మోహిత్ మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలు ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించాలని ఆకాంక్షిస్తూ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యప్రమాణాలను పాటించి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్‌రెడ్డి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, వైస్‌ఎంపిపి వెంకటరత్నం, డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎస్ఇబి అధికారులు

**- నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

తిరుపతిరూరల్, జూన్19 ప్రభాతవార్త: నగరంలో కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఇబి అధికారులు అరెస్ట్ చేసి, అతని దగ్గర ఉన్న 52 కర్ణాటక మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. జీవకోన స్మశాన వాటిక వద్ద కె.ఆదినారాయణ అనే వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా, ఎస్ఇబి అధికారులు సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ముల్బాగల్ వద్ద క్వార్టర్ బాటిల్ రూ. 72రుపాయాలకు కొనుగోలు చేసి, అదే బాటిల్‌ను జీవకోనలో 130 రుపాయాలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అక్రమ మార్గంలో కర్ణాటక మద్యాన్ని తిరుపతికి తెచ్చి విక్రయిస్తున్న ఆదినారాయణను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ దాడులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సి.నాగరాజారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.సుబ్రమణ్యం, కానిస్టేబుల్స్ చిరంజీవి, స్వాతి పాల్గొన్నారు. మత్తుపదార్థాలు సంబంధించి గంజాయి, కర్ణాటక మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న వారి వివరాలను 9440902542 నెంబర్‌కు తెలియజేయాలన్నారు.

## జాతరకు ఎమ్మెల్యే పదివేలు విరాళం

రేణిగుంట, జూన్ 19 ప్రభాతవార్త: రేణిగుంట మండలం అత్తూరు దళితవాడలో కొలువుదీరిన శ్రీ మారెమ్మతల్లి జాతరకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పదివేలు విరాళాన్ని గ్రామస్థులకు అందజేశారు. అత్తూరు దళితవాడలో జరిగే జాతరకు జాతర నిర్వాహకులు, గ్రామస్థులు ఎమ్మెల్యేకు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రిక అందుకున్న ఎమ్మెల్యే గ్రామస్థులకు జాతర నిర్వహణ నిమిత్తం పదివేలు నగదును విరాళం అందజేశారు. జాతరను శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు.

# నగరం పరిశుభ్రంగా ఉండాలి : మేయర్,కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 19, ప్రభాతవార్త : తిరుపతి నగరం పరిశుభ్రంగా ఉండాలని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో జరగగా, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, పాల్గొనగా వచ్చిన సమస్యలను పరిశీలించి ప్రజల సమస్యలని పరిష్కరించాలని కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. మొదటి డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ టౌన్ క్లబ్ వద్ద ఫ్రీ లెఫ్ట్ కొరకు స్థలం వదిలినందుకు ఆ స్థలానికి టిడిఆర్ బాండ్లు అందించాలని, మజ్జిగ కాలువ వద్ద నుండి అవిలాల వైపు వెల్లేలా కాలువలు ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని చెప్పగా, పరిశీలించి తగు చర్యలు చేపడుతామని కమిషనర్ హరిత చెప్పడం జరిగింది. అదే విధంగా కార్పొరేటర్ నరశింహాచారి వినతి పత్రం అందిస్తూ మంచి నీళ్ళగుంట వద్దనున్న కర్మ క్రియలు స్థలం చాలడం లేదని, 22,23,24,25,26 వార్డుల్లోని ప్రజలకు అనుకూలంగా వుండేలా బాలాజీ కాలనీ శ్మశానం నందు కర్మక్రియలకు వంద అంకణాలు కేటాయించి భవనం నిర్మించాలన్నారు. సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో కట్టకింద పల్లె శ్మశానంను ఆక్రమిస్తున్నారని, ప్రహరి గోడ నిర్మించాలని, బోరు మరమ్మత్తులు చేయించాలనే ఫిర్యాదుపై స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులకు సూచనలు చేస్తూ నగరంలోని శ్మశానాలను పరిశుభ్రంగా వుండేలా చూడాలన్నారు. అలిపిరి దగ్గర అంగడివాళ్ళు రోడ్డును ఆక్రమించడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, శ్రీనివాసం దగ్గర రోడ్డును త్రవ్వి తిరిగి పూడ్చలేదని, పోస్ట్ ఆఫీస్ వద్ద మ్యాన్ హోల్‌కి మూత ఏర్పాటు చేయాలని, ఓల్డ్ తిరుచానూరు రోడ్డు కరెంట్ ఆఫీస్ ఎదురుగా వున్న ఇంటి వారు రేకులు వేయడం వలన స్కూల్ బస్సు వెల్లుటకు కూడా ఇబ్బందిగా ఫిర్యాదులపై కమిషనర్ స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యలుపై వచ్చిన పిర్యాదులపై వెంటనే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

రానున్న తుపాన్ పై అప్రమత్తంగా వుండాలని, ఎక్కడైన చెట్టు కూలితే వెంటనే తొలగించేలా సిబ్బందిని కల్గి ఉండాలని, వర్షం నీరు సాఫీగా వెల్లెలా అన్ని కాలువలు చక్కగా నిర్వహణలోవుండాలని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్‌కు 12 ఫిర్యాదులు, అదే విధంగా స్పందన కార్యక్రమంలో 15 అర్జీలు, పిర్యాదులు అందగా వాటిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, సెక్రటరి రాధిక, రెవెన్యూ అధికారులు కెఎల్ వర్మ, సేతు మాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులురెడ్డి, బాలసుబ్రమణ్యం, హెల్త్ ఆఫిసర్లు శ్రీనివాసులు, శ్రీనాథ్‌రెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, దేవిక, గోమతి, మహేష్, నరేంద్ర, మేనేజర్ చిట్టి బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు



రేణిగుంట, జూన్ 19 ప్రభాతవార్త: భారతీయ జతాన పార్టీ రాష్ట్ర మీడియా అధికారి ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజక వర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా గత నాలుగు రోజులుగా పలు సేవా కార్యక్రమాలు శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో రేణిగుంట మండలంలో జరుగుతు న్నాయి. ఇందులో భాగంగా రేణిగుంట పట్టణంలోని అభయ క్షేత్రంలో మండల ఉపాధ్యక్షుడు రాజా రాయల్ ఆధ్వర్యంలో రేణిగుంట మండల పార్టీ అధ్యక్షులు ధర్మారెడ్డి బొబ్బిలిరెడ్డితో కోలా ఆనంద్ 200 మందికి అన్నదానం చేశారు. రేణిగుంట పాత ఎయిర్‌పోర్టు రోడ్డు వద్ద ఉన్న అక్షయ క్షేత్రంలో మండల నాయకులతోకలసి సుమారు వంద మందికి కోలా ఆనంద్ అన్నం వడ్డించారు. రేణిగుంట చెక్‌పోస్టు సర్కిల్ వద్ద ఉన్న రాజారాయల్ కార్యాలయంలో బీజేపీ మండల నాయకులు బాలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, సెవెన్ హిల్స్ ట్రాన్స్‌పోర్టు రాము, మండల కార్యదర్శి ఆర్కాడు వంశీ, యువ మోర్చా అధ్యక్షుడు ఆవుల రాజశేఖర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రమణ యాదవ్, రాజేంద్రనాయుడు, ఐనూరు భాస్కర్, మహ్మద్, ఇమ్మానియల్, వెంకి, మేకల గురవయ్య యాదవ్, యూత్ సభ్యులు కోలా ఆనంద్, అభిమానులు పాల్గొన్నారు.

## నింద్ర మండల విద్యాశాధికారి 2 శ్రీధర్‌రాజు

నింద్ర,జూన్ 19 ప్రభాతవార్త : నింద్ర మండల విద్యాశాఖాధికారి 2గా శ్రీధర్‌రాజు సోమవారం పదవీ భాధ్యతులు స్వీకరించినారు.గతంలో నాగలాపురం మండల కారణీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తా వుండి,బదిలీపై నింద్ర మండల విద్యాశాఖాధికారిగా పదవీ భాధ్యతులు చేపట్టారు.ఈసందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారిగా శ్రీధర్‌రాజు నియమకంపై హర్షం వ్యక్తం చేసారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రమూర్తి, మునిరత్నం, క్రిష్ణయ్య, సిఆర్‌పిలు తులసి,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల దౌర్జన్యంకు వ్యతిరేకంగా నిరసన

**- అంబేద్కర్ విగ్రహంకు వినతి సమర్పించిన తెలుగు తమ్ముళ్ళు.**

వెదురుకుప్పం, జూన్ 19 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసీపీ నాయకుల దౌర్జన్యం నిరసనగా సోమవారం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు లోకనాథ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కూడలిలోగల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహంకు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నిస్తే హత్యలు, హత్యచారాలు చేస్తున్నారని వేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, జిల్లా సాధికార సమితి అధ్యక్షులు కోలా జయచంద్ర, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి వెంకటరమణ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజా రెడ్డి, నాయకులు చంగల్ రెడ్డి, ప్రసాద్,భాస్కర్ యాదవ్, గాలి రమేష్ నాయకుడు, మునికృష్ణా రెడ్డి, షణ్ముగం రెడ్డి, వెంకట రెడ్డి, రమేష్ రెడ్డి, లోకనాథ రెడ్డి, మొగిలయ్య, రాజయ్య, మధు, వెంకటాద్రి నాయుడు,మోహన్ రెడ్డి, శంకరయ్య, నాగి రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## వలసకూలీ మృతి!

సత్యవేడు,జూన్19 ప్రభాతవార్త : పొట్టచేతపట్టుకుని బ్రతుకుజీవనం కోసం జార్ఖండ్ నుండి వచ్చి స్థానికంగా ఉన్న పరిశ్రమలో పని చేస్తున్న ఉమేష్‌సింగ్ మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని చిన్నఈటిపాకం సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు పాలగుంట డపింగ్‌యార్డ్ సమీపంలోని పొదల కాలువలో పడి వ్యక్తి మృతిచెందినట్లు స్థానికులు చెప్పడంలో ఎస్ఐ పురుషోత్తం రెడ్డి తన సిబ్బందితో చేరుకుని మృతుని వివరాలను సేకరించగా మృతుడు జేబులో ఐడీ కార్డులో పూజిత ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెట్ అని ఉండడంతో వారికి విషయాన్ని చేరవేయగా ఇతను జార్ఖండ్ నివాసిగా గుర్తించామన్నారు. కాంట్రాక్టర్‌ను విచారిస్తున్నామని పోలీసులు చెప్పుకొచ్చారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




నగరి, జూన్ 19 ప్రభాతవార్త: స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపిసీసీ మెంబరు భానుమూర్తి, పీసీసీ మెంబర్లు నటరాజ మొదలియార్, సుధాకర్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబు, డీసీసీ సెక్రటరీలు ఢిల్లీ, దేశమ్మ, మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ అల్లాపిచ్చి, ఏళుమలై, కామరాజు, పురుషోత్తంరెడ్డి, కార్తీక్, మహేష్, మోహన్, గుణ, విజయ్, సతీష్, అల్లావుద్దీన్, గోపాల్, వెంకటేష్, కుమార్, చందు, ప్రకాష్, వసంత్, తంగవేలు, కిష్టప్ప, కన్యప్ప, మహేష్, సుబ్రహ్మణ్యంరెడ్డి, గోపి, రామమూర్తి, శ్రీనివాసన్, భాస్కర్, రత్నం, వడివేలు, మోహన్, జైపాల్, ఆదిశివ, దివాకర్, దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాలు పంపిణీ

పుత్తూరురూరల్, జూన్ 19 ప్రభాతవార్త: పుత్తూరు మండలంలోని వేపగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు మునివేలు, పాఠశాల కమిటీ చైర్మన్ నరసింహులు, వైస్ చైర్మన్ అముద, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు తగు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆణిముత్యాలు విద్యార్థులు ఎన్.మధుమతి, ఏ.సింధుజ, ఏ.ఎల్.జాహ్నవిలకు నగదు, ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో సత్కరించారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని చక్కగా చదువుకోవాలని అదే విధంగా పాఠశాల రోలు పెంచుటకు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ మెంబర్లు తగు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు కుప్పయ్య, సూర్య నారాయణ, లత, పరిమళ, మోసెస్, కరుణాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్మశాన స్థలంలో ఆక్రమణ తొలగించాలి

**- జిల్లా కలెక్టర్‌కు విన్నపం**



వడమాలపేట, జూన్ 19 ప్రభాతవార్త: మండలంలోని బాలినాయుడు కండ్రిగ శ్మశాన స్థలం ఆక్రమణలు తొలగించాల్సిందేనని గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంసమీపంలో సర్వే నెం.129/1లో 97సెంట్ల స్థలాన్ని కొన్నేళ్లుగా శ్మశానంగా ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన జయరామిరెడ్డి ఆరు నెలల క్రితం శ్మశాన స్థలం ఆక్రమించి మామిడి మొక్కలు నాటి కంచె ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయం జనవరిలో గ్రామస్థులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆక్రమణపై స్పందించాలంటూ కోరారు. ఎన్ని పర్యాయాలు తహసీల్దార్‌ని కలసినా తమకు న్యాయం జరగకపోవడంతో విసిగిపోయిన గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లి ఆందోళన చేశారు. బాలినాయుడు కండ్రిగలో సుమారుగా 120 కుటుంబాలు నివసిస్తున్నారని కొన్నేళ్లుగా ఆక్రమిత స్థలంలోనే దహన క్రియలు జరుపుకుంటు న్నామని, ఆక్రమణ తొలగించి గ్రామానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్థులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## నెల్లూరు హేమ చంద్రకు పిహెచ్‌డి ప్రధానం

తిరుపి కార్పొరేషన్, జూన్ 19 ప్రభాతవార్త : నెల్లూరు హేమచంద్రకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ పిలాసఫీ డిగ్రీని ప్రధానం చేసారు. అతను ప్రొఫెసర్ కోట నాగేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో రేషనల్ అసెస్మెంట్ ఆఫ్ కంప్యాక్షన్ అండ్ స్ట్రెంగ్త్ చారసీటెరిస్టిక్స్ ఆఫ్ సుబ్రిగ్రేడ్ సోయిల్స్ ఫర్ సస్టైనబుల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అనే అంశం పై పని చేసారు. అతని సాంకేతిక పరిశోధనా పత్రాలు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. నెల్లూరు హేమచంద్రకు పిహెచ్‌డి ప్రధానం చేయడం పై వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం. దామ్లా నాయక్ తెలియజేసారు.

## అమర్‌నాథ్‌గౌడ్‌ను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి



శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు నియోజకర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బిసి కులానికి చెందిన అమర్నాధ్ గౌడ్ బాలుడిని అత్యంత దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే కఠినంఘా శిక్షించాలని పార్టీనేతలు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. బిసి నాయకులు మాట్లాడుతూ బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలో వైసిపి అరాచకశక్తులు, రౌడీ మూకల చేతిలో అతి కిరాతకంగా అత్యంత దారుణంగా సభ్యసమాజం దిగ్భ్రాంతి చెందే విధంగా పదోతరగతి చదువుకుంటున్న విద్యార్థి అమర్‌నాథ్‌గౌడ్‌ని అత్యంత కిరాతకంగా పెట్రోలు పోసి తగులబెట్టి చంపడం దారుణమన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో బిసిలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వెంటనే అమర్‌నాథ్ కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు దొరైరాజ్‌రెడ్డి, పట్టణ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తిరుకాల ఆనంద్‌గౌడ్, రామచంద్రయ్య, డాక్టర్ యం.ఉమేష్‌రావు, రాజేష్, చిన్న, కెవి.ప్రతాప్,డిల్లీబాబు, మునిరాజయాదవ్, ఎంఎస్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, ఆర్ముగం, బాబురెడ్డి, మురళీరెడ్డి, భాస్కర్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, వజ్రంకిషోర్, గౌతమ్‌రెడ్డి, అస్మత్, మీర్జావలి, బాలయ్య, మోహన్ రెడ్డి, దారాపాండు, విజయకుమార్, మునికృష్ణ, సుబ్రమణ్యం, లక్ష్మినారాయణగుప్తా, టిడపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిపాలన అంతా ఒకే దగ్గర కేంద్రీకృతం కావాలి : కమిషనర్‌కు ఎంఎల్ఏ విన్నపం



శ్రీకాళహస్తి,జూన్ 19 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి రోజు రోజుకు భక్తుల రాక పెరుగుతుందని, గతంలో ఐదారువేలు వచ్చే భక్తులు ప్రస్తుత రోజూ పాతికవేలకు పైగానే వస్తున్నారని కాబట్టి తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి దేవాదాయశాఖ కమిషనర్ సత్య నారాయణకు విన్నవించారు. సోమవారం కమిషనర్ సత్యనారాయణరావు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రాలను అందించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న భక్తకన్నప్ప కొండ పరిసరాల్లో పరిపాలనంతా మార్చాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కమిషనర్ సత్యనారాయణను కోరారు. రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ప్రశాంత వాతావరణం ఉండాలని సూచించారు. అయితే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మాస్టర్ అమలుకు రెండే రెండు భవనాలు అడ్డంకిగా ఉన్నాయని సుబ్రమణ్యం స్వామి ఆలయం వద్ద మండపం నిర్మాణానికి రెండు భవనాల సేకరణకు సంబంధించిన ఫైళ్ళు మీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వెంటనే సమాచారం ఇవ్వాలని కమిషనర్ సూచించారు.

## సచివాలయ ఉద్యోగులకు సలహాదారు అంక్షితలు




శ్రీకాళహస్తిరూరల్,జూన్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సలహాదారు నాగార్జున్‌రెడ్డి సోమవారం శ్రీకాళహస్తి మండలంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన పలు నిర్లక్ష్యాలను గుర్తించారు. సలహాలిచ్చారు. దాంతో సచివాలయ సిబ్బందితో భయం చోటు చేసుకుంది. అయితే సలహాదారు సమాచారం మీడియాకు తెలియకుండా అధికారులు జాగ్రత్తల వహించారు. సలహాదారు మండలంలోని ఊరందూరు, సుబ్బానాయుడు కండ్రిగ, కాపుగున్నేరి, చల్లపాలెం గ్రామ సచివాలయాలను పరిశీలించారు.వాలంటీర్లు గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ ప్రతి రోజూ క్రమం తప్పక మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని మరి ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. ప్రతి ఒక్క సచివాలయంలో సిబ్బంది ఈ క్రమశిక్షణను అలవరచు కోవాలన్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీ రహితంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ మేరకు సచివాలయ సిబ్బంది వ్యవహారించాలని సూచించారు.రిజిస్టర్లను పరిశీలించారు. గుంటకింద పల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.కూలీలతో సమావేశం జరిపివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నారని ప్రశ్నించగా కొందరుకూలీలు ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదన్నారు.త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని వైయస్ఆర్ క్రాంతి భవన్‌లో ఇఓ లీడర్లతో గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం జరిపారు.ఈ కార్యక్రమాల్లో జడ్‌పి సిఇఓ ప్రభాకర్‌రెడ్డి,డిఎల్‌డిఓ ఆదిశేషారెడ్డి,డిజిపిఓ రాజశేఖర్,డిపల్‌పిఓ శోభారాని, ఎంపిడిఓ రఫీకాంత్ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలసిన సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త : విజయవాడలో సోమవారం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి చంద్రబాబునాయుడును కలసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న వైకాపా అరాచకపాలనపై వివరించారు. చంద్రబాబునాయుడును కలసిన వారిలో సుధీర్‌రెడ్డి, పరిటాలసునీత, ఎంపి రామమోహన్‌నాయుడు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి రెండవ ఎంఈవోగా బాలయ్య



శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండల రెండవ విద్యాశాఖాధికారిగా అంబటి.బాలయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంఈవోగా సమర్ధవంతంగా విధులు నిర్వహించిన బాలయ్య కు విద్యాశాఖపై పట్టు ఉంది. ప్రభుత్వం అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ భాగాలుగా విభజించి మండలానికి ఇద్దరు విద్యాశాఖ అధికారులను నియమించింది. ఈనేపధ్యంలో మండల విద్యాశాఖాధికారులుగా ఆర్.భువనేశ్వరి, రెండో విద్యాశాఖాధికారిగా అంబటిబాలయ్యలు ఉండడంతో శ్రీకాళహస్తి పట్టణం, మండలంలో పర్యవేక్షించడానికి సులభతరంగా ఉంటుంది. ఇక తొట్టంబేడు మండలంలో ఎంఈవోలుగా సిహెచ్‌ఎం.భారతీ ఉండగా రెండో ఎంఈవోగా డి.భాస్కర్‌ను నియమించింది. రెండో ఎంఈవోలుగా విధులు నిర్వహించే వారు. జెవికె, నాడు నేడు పనులు, మద్యాహ్నభోజనం పరిశీలన చేయాల్సి ఉంది. అయితే ఇంకా విధి విధానాలు పూర్తిగా ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది.

# సంక్షేమ హాస్టళ్ల అత్యవసర మరమ్మతులకు సహకారం అందించాలి : కలెక్టర్



తిరుపతి కలెక్టరేట్, జూన్ 19, ప్రభాతవార్త

జిల్లాలో మరమ్మత్తులు అవసరమైన సుమారు 100 సంక్షేమ వసతి గృహాలను గుర్తించగా వాటిలో రూఫ్ లీకేజీ, డ్రైనేజీ తదితర అత్యవసర మరమ్మతులు అవసరమైనటువంటి ప్రాధాన్యతగా గుర్తించిన 17 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం అందజేస్తున్న సాయంకు అదనంగా హాస్టళ్ల మరమ్మత్తులకు అవసరమయ్యే నిధులను జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు, కార్పొరేట్ సామాజిక బాధ్యతగా సహాయం చేయాలని దీని కొరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్ నందు సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలకు చెందిన సంక్షేమ వసతి గృహాలలో అత్యంత ప్రాధాన్యతగా గుర్తించిన మరమ్మతులు అవసరమయ్యే హాస్టళ్లకు నిధులను సమీకరించే దిశలో పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీల శాఖ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో జిల్లా ఎస్సి, బిసి వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లాలో అత్యవసర మరమ్మత్తులు కలిగిన 13 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 4 వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్లలో మరమ్మతులు చేపట్టడానికి సుమారు 86 లక్షల పైన అవుతుందని, ఈ నిధులను కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద జిల్లాలోని పలు పరిశ్రమల యాజమాన్యాలతో సంబంధిత అధికారులు సంప్రదించి సమీకరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, సాధికార అధికారి చెన్నయ్య వెనుబడిన తరగతుల సంక్షే మ, సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణా రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి నరేంద్ర బాబు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## లడ్డూ పోటు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



కాణిపాకం, జూన్ 19 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న లడ్డూ పోటు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకురావాలని ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న లడ్డూపోటు భవన నిర్మాణ పనులను ఛైర్మన్, ఈఓలు సోమవారం ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశిం చారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ,ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డిలతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమీప పంచాయతీల చెత్తంతా బైపాస్ రోడ్డు పక్కనే

### -స్వచ్ఛ భారత్‌ను గాలికి వదిలేసిన పంచాయతీలు



తిరుపతిరూరల్, జూన్19 ప్రభాతవార్త:

తిరుపతి పరిసర పంచాయతీలలోని చెత్తనంతా పంచాయతీ సిబ్బంది 150 రోడ్డు బైపాస్ రోడ్డు పక్కనే వదిలేసి చెయ్యి దులుపుకొంటున్నారు. మన చెత్త మన పంచాయతీలోనే అనే చందంగా వ్యవహరిస్తున్నారు. 150 బైపాస్ రోడ్డు పక్కన సమీప పంచాయతీ చెత్తతో పాటు డ్రైనేజ్ మల వ్యర్థాలు యదేచ్ఛగా వదిలేస్తున్నారు. దీంతో బైపాస్ రోడ్డుపై వెళ్ళాలంటే దుర్గంధం వెదజల్లుతుంది. పంచాయతీ అధికారులు ఇలానే వ్యవహరిస్తే అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంది.

## రాకేశ్ మాస్టర్ మృతికి రాయలసీమ కళాకారులు నివాళులు



తిరుపతి, జూన్ 19ప్రభాతవార్త:

సినిమా డ్యాన్స్‌డైరెక్టర్ రాకేశ్‌మాస్టర్ అకాల మృతితో రాయలసీమ రంగస్థలి కళా సంస్థ నివాళులర్పించింది. ఆయ న గత ఏడాది జూన్ 10వతేదీ తిరుపతి తాతయ్యగుంట గం గమ్మ ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఆ సందర్భంగా ఆరోజు గంగమ్మ ఆలయం వద్ద రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, పొన్నాలజేజిరెడ్డి, దీపక్‌యాదవ్ తదితరులు కలసి స్వాగతం పలికిన ఫోటోను తాజాగా గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి చిత్రరంగానికి తీరని లోటని అన్నారు.

## పార్టీకోసం పనిచేయండి!ఎన్నికల్లో గెలవడం ముఖ్యం

### -పార్టీ శ్రేణులకు చంద్రబాబు నిర్ధేశం



తిరుపతి,జూన్ 19ప్రభాతవార్త:

పదవులు ఆశించి పనిచేయకండని...పనిచేసి ప్రజాభిమానం చూరగొంటే టిక్కెట్లు వస్తాయని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు నిర్ధేశం చేశారు. రానున్న ఎన్నికల్లో గెలవడం ముఖ్యమని, ప్రజలకు మనం ఏమి చేస్తామనేది చెప్పేస్థాయికి రావాలన్నారు. అధికార వైసిపి నేతల బెదిరింపులకు భయపడవద్దని, ప్రతిఘటించి పనిచేయాలన్నారు. సోమవారం విజయవాడలో పార్టీ పార్లమెంటరీ ఇన్‌ఛార్జిలతో కీలక సమావేశం నిర్వహిం చారు. తిరుపతి జిల్లానుంచి నరసింహయాదవ్, చిత్తూరు ఇన్‌ఛార్జి పులివర్తి నానిలు సమావేశానికి హాజరయ్యారు. 2024 ఎన్నికలు, అభ్యర్థులు పనిచే యాల్సిన విధానం, ప్రజలతో మమేకమవడం వంటి వాటిపై చంద్రబాబు పక్కాగా నిర్ధేశించారు.అందరూ కలసి పనిచేయాలని హితవు చేశారు.

## స్పందన సమస్యలు, ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత : ఎస్పి

తిరుపతి క్రైం, జూన్ 19, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజల సమస్యలకు, ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్పి కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్పి ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి సనపందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులందరితో ఎస్పి మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు చేశారు. స్పందన ఫిర్యాదులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, ఫిర్యాదులను చట్టప్రకారం విచారణ జరిపించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

## డాట్‌ఆర్ట్ ద్వారా చంద్రబాబు చిత్రం గీసిన యువకుడు



రామకుప్పం, జూన్ 19 ప్రభాతవార్త

మండలంలోని ఆరిమానుపెంటకు చెందిన తరుణ్ అనే యువకుడు డాట్ ఆర్ట్ విధానంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు చిత్రాన్ని గీసి ఆకట్టుకున్నాడు. ఈ చిత్రం గీసేందుకు కేవలం ఒక్క బ్లాక్ పెన్, వైట్ చార్ట్ మాత్రమే వాడినట్లు పేర్కొన్నాడు. తమ కుటుంబానికి చంద్రబాబునాయుడు అంటే అభిమానం అని అందుకే ఆయన చిత్రాన్ని డాట్ ఆర్ట్‌లో చిత్రీకరించినట్లు పేర్కొన్నాడు. తరుణ్‌ను తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, దేశం శ్రేణులు అభినందించారు.

## స్పందనకు 227 అర్జీలు

చిత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించ డానికి కలెక్టరేట్‌లో ప్రతి సోమ వారం కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి 227 అర్జీలు అందాయి. కలెక్టరేట్‌లో ఈ వారం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

గంగాధర నెల్లూరు 19 జూన్ ప్రభాతవార్త :

ప్రజా సమస్యలు పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగింది ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం నియోజక వర్గ కేంద్రమైన గంగాధర నెల్లూరు పంచాయతీలో సోమ,మంగళ వారాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం కట్టకిద పల్లి హరిజన వాడ,అబ్బాస్ కాలనీ,నల్లరాళ్ల పల్లి,గంగాధర నెల్లూరు,గంగాధర నెల్లూరు హరిజన వాడ గ్రామాల్లో ఇంటింటికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకొని లబ్ది పొందని వారు ఏ కారణం చేత లబ్ది పొందలేదు కనుగొని సమస్య పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు బరోసా కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణచంద్రా రెడ్డి,ఎంపిపి అనిత,సర్పంచ్ సుబ్రమణ్యం నాయకులు విజయానంద రెడ్డి,రామ చంద్రా రెడ్డి,వరదరాజులు రెడ్డి,తేజ,హరిబాబు, ఢిల్లీబాబు,మోసెస్,మోహన్లతో పాటు పలువురు నాయకులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





























